
క్లుప్తంగా

సాయినాథునికి విశేషపూజలు



ఫిరంగిపురం: మండలంలోని కండ్రిక గ్రామంలోని సాయినాథ ఆలయంలో భరణి నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామికి పంచామృతాలతో అర్చకులు శ్రీనివాసాచార్యులు అభిషేకాలు నిర్వహించి పంచహారతులు సమర్పించారు. అనంతరం స్వామికి అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కావించారు.

ఎంపీ సురేష్‌కుమార్ జన్మదిన వేడుకలు



తాడికొండ: బాపట్ల ఎంపీ నందిగం సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం గ్రామంలో నిర్వహించిన ఈ వేడుకలలో భాగంగా నాయకులు, కార్యకర్తల నడుమ ఆయన భారీ కేకును కత్తిరించి సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, బహుజన పరిరక్షణ సమితి నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



తాడేపల్లిరూరల్: జగనన్న విద్యాకానుక కిట్లను మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి లంబాడీపేటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు విద్యార్థులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగా నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని, విద్యార్థుల కోసం బ్యాగ్, యూనిఫామ్, బుక్స్, షూ, బెల్ట్‌తో కూడి జగనన్న విద్యా కానుకను అందజేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ ప్రకాష్, బత్తుల దాసు, చిలకోటి శ్రీనివాస మధు, ఉదయరాజు, రవీంద్ర, కురబుర రమేష్, తిరుపతమ్మ, పాపారావు, అంబారావు, బి.శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

8మంది జూదరుల అరెస్ట్

కొల్లిపర: మండల కేంద్రమైన కొల్లిపర గ్రామ శివారులో ఎనిమిది మంది పేకాట జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఆర్ రవీంద్రరెడ్డి గురువారం తెలిపారు. సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి, వారి నుంచి రూ.32,540లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా జూదం, కోడిపందేలు జరిగితే.. సమాచారం అందజేయాలని కోరారు.

చిన్నారులకు బోధనోపకరణ కిట్లు పంపిణీ



చేబ్రోలు: గుంటూరు సమగ్ర శిక్షాభియాన్ ఆధ్వర్యంలో జాతీయ మానసిక వికలాంగుల సంస్థ, సికింద్రాబాద్ మనోవికాసనగర్ ద్వారా భవిత పాఠశాలలోని ఐదుగురు ప్రత్యేక అవసరాల చిన్నారులకు గురువారం బోధనోపకరణాల కిట్లు పంపిణీ చేశారు. ఒక్కో కిట్‌లో పది వేల రూపాయల విలువ చేసే వివిధ రకాల పరికరాలు ఉన్నాయి. కొత్త రెడ్డిపాలేనికి చెందిన కె. రవిప్రకాష్, వడ్లమూడికి చెందిన కేతరాజు హాసిని, నారాకోడూరుకు చెందిన కుర్రా మానస, చేబ్రోలుకు చెందిన జంపాల ప్రసాద్, వేజెండ్లకు చెందిన చిలక సురేంద్రకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీనివాసరావు, భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు జి.అనురాధ, జి.రాజేష్ దినకర్, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎన్. విజయలక్ష్మి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చినకాకాని ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న ఈ చిత్రంలోని చినకాకానికి చెందిన టి.ప్రసాద్ మధుమేహం, బీపీ సమస్యలతో బాధపడుతున్నాడు. గత టీడీపీ ప్రభుత్వంలో షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు ఉండేవి కావు.. ఉన్నా ఎప్పుడు చేస్తారో తెలీని పరిస్థితి. మందులు సైతం ఉండని దుస్థితి. అందుకని మంగళగిరి, గుంటూరులలోని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు, మందులకు రూ.వందలు ఖర్చుచేసుకునేవాడు. రవాణ ఖర్చులు అదనం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నేడు డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన తర్వాత స్థానికంగా ఉండే ఆరోగ్య కేంద్రంలో రూపాయి ఖర్చులేకుండా వైద్యసేవలు పొందుతున్నాడు. గతంలో పరీక్షలకు, మందులకు చాలా ఇబ్బంది పడేవాడినని, రూ. వందలు ఖర్చయ్యేయని, నేడు ఇంటి సమీపంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుంటూ, మందులు సైతం సక్రమంగా తీసుకుంటున్నానని ఆనందం వ్యక్తం చేశాడు.

ఆరోగ్యానికి అభయం

- ఇంటి వద్దనే అన్ని వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు
- గతంలో అరకొర వసతులు, మందులు లేక తిప్పలు
- నేడు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



జాతీయ రహదారి వెంట చినకాకాని, కాజ గ్రామాల మధ్య నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్

మంగళగిరి: మంగళగిరి–తాడేపల్లి నగరంలో నూతనంగా ఏర్పాటైన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య సంరక్షణకు అభయమిస్తున్నాయి. ఈ ఆరోగ్య కేంద్రాలు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాయి. దీంతో ప్రాథమిక దశలోనే నగరవాసుల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచి వైద్య, విద్యా రంగాలు కొంత పుంతలు తొక్కుతున్నాయి. గతంలో మంగళగిరి తాడేపల్లిలు మున్సిపాల్టీలుగా ఉన్న సమయంలో ప్రభుత్వాసుపత్రితో పాటు 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరో మూడు సబ్ సెంటర్ వున్నాయి. కొత్తగా 9 అర్బన్ హెల్త్ సెంటర్‌లను నిర్మించి రోగులకు సేవలందిస్తున్నారు.



నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ల వివరాలు

సంఖ్య	కేంద్రం పేరు
1	చినకాకాని
2	నిడమమర్రు
3	యర్రబాలెం
4	లక్ష్మీనృసింహస్వామి కాలనీ
5	గణపతినగర్
6	కుంచనపల్లి
7	రామచంద్రాపురం
8	రాజీవ్‌గృహకల్ప సెంటర్
9	డోలాస్ నగర్

ఒక్కో హెల్త్ సెంటర్‌లో సిబ్బంది..

మెడికల్ ఆఫీసర్, స్టాఫ్‌నర్సులు ఇద్దరు, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, డీఈఓ, ఎల్‌జీఎస్‌సీ సిబ్బంది, వాచ్‌మెన్‌లను నియమించారు. వారంలో మూడు రోజులు స్పెషాలిటీ డాక్టర్ అందుబాటులో ఉంటారు.

64 రకాల వైద్య సేవలు

ఈ ఆసుపత్రులలో ప్రాథమికంగా షుగర్, బీపీ, జ్వరాలు, వాంతులు , విరేచనాలకు పలు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. 64 రకాల వైద్య సేవలతో పాటు 172 రకాల మందులు లభిస్తాయి. ఒక్కో ఆసుపత్రికి రోజుకు సరాసరి 150 నుంచి 200 మంది రోగులు వస్తున్నారు.

నాడు..

గత టీడీపీ ప్రభుత్వ పాలనలో నగరంలో ఒక ఆసుపత్రి, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు సబ్ సెంటర్‌లు ఉండేవి. గతంలో మంగళగిరిలో ప్రభుత్వాసుపత్రి ఒక్కటే అన్ని రకాల సేవలందించేది కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. టీడీపీ పాలనలో వైద్యరంగాన్ని పూర్తిగా విస్మరించడంతో పీహెచ్‌సీలలో కనీసం మందుబిళ్లలు దొరికేవి కావు.

నేడు..



ఏర్పాటు చేసిన అత్యాధునిక పరికరాలు

ప్రతి ముప్పై వేల మందికి ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అర్బన్ హెల్త్ సెంటర్‌లు ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందిస్తున్నాయి. ఇంటి వద్దనే వైద్య సేవలందుతుండడంతో రోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో కొత్తగా 9 అర్బన్ హెల్త్ సెంటర్‌లను నిర్మించి రోగులకు సేవలందిస్తున్నారు. ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్‌కు ప్రభుత్వం రూ.82 లక్షలు కేటాయించగా, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) చొరవతో నగర పాలక సంస్థ నిధులు ఒక్కో సెంటర్‌కు మరో రూ. 60 నుంచి 70 లక్షలు వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దారు. అన్ని అర్బన్ హెల్త్ సెంటర్‌లకు సొంత భవనాలను నిర్మించారు.

అందుతున్న ప్రత్యేక సేవలు..

సోమవారం	: ఆర్థోపెడిక్
మంగళవారం	: జనరల్ సర్జన్
బుధవారం	: చెవి, గొంతు, ముక్కు రోగులకు సేవలు

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో పలువురు బాధితులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) గురువారం ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ బాధిత కుటుంబాలకు అందజేశారు. వీర్లపాలెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బొరుగడ్డ ఏసుబాబు ఇటీవల తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి వెన్నుముక దెబ్బతిని ఇంట్లోనే ఉండడంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే వెంటనే స్పందించి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారని, అదేవిధంగా కనపర్తి ఏసు దయమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెకు రూ.10 వేలు, హృద్రోగ బాధితుడు ఈమని శివారెడ్డికి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించి అందజేశారని తెలిపారు.

తోపుడు బండ్లు అందజేత..

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొండూరులో అద్దె బండ్లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్లరామకృష్ణారెడ్డి అండగా నిలబడి తోపుడు బండ్లను చేయించి ఇచ్చారు. చిరు వ్యాపారులకు దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, బిసి సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావులు తోపుడు బండ్లను అందజేశారు.

సైకిల్ ర్యాలీ



తెనాలిఅర్బన్: ప్రతిష్టాత్మకమైన జీ–20 సదస్సుకు భారతదేశం అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో జీ–20 ఎడ్యుకేషనల్ వర్కింగ్ గ్రూప్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం చినరావూరులోని కేంద్రియ విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి గురువారం వరకు ప్రతిరోజు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు బి.రవికుమార్, కోచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆణిముత్యాలు’కు ప్రోత్సాహం

- విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ హనుమంతరావు, గంజి చిరంజీవి

మంగళగిరి: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా అభివృద్ధి పరచి అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు. గురువారం నగర పరిధిలోని నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలను సన్మానించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను అందుకుని విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నియోజకవర్గంలో ‘పది’లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ప్రథమ బహుమతి రూ 15వేలు, ద్వితీయ బహుమతి రూ 10వేలు. తృతీయ బహుమతి రూ 5వేలు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు , ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఎంఈఓ సత్యనారాయణ, హెచ్‌ఎంలు రాజీవ్‌రతన్, సుబ్బారావు, ఏడుకొండలు, శైలజ, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి

- ఆణిముత్యాలు పథకం ద్వారా విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు
- వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్



విద్యార్థులకు నగదు పురస్కారం, శాలువాతో సత్కరిస్తున్న సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: విద్యా రంగం బలోపేతానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ పేద విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా తాడికొండ గురుకుల పాఠశాలలో ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభతో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని జగనన్న కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించి ఉత్తమ విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా తాడికొండ నియోజకవర్గంలో ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులు, పదిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన నలుగురు విద్యార్థులకు రూ.15 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం, పురస్కారాన్ని అందజేశారు. ఎంపీడీఓ అత్తోట దీప్తి, తాడికొండ, తుళ్ళూరు ఎంఈఓలు తెనాలి ఇందిర, గద్దె కోటేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ.బాల శ్రీ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ నెల 27 నుంచి యువతకు శిక్షణ తరగతులు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వలి, చైతన్య, వెంకటేష్

తెనాలిఅర్బన్: ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 30 వరకు రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ, సాంస్కృతిక సమ్మేళనం పేరిట గుంటూరులో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ వలి, జంగాల చైతన్య తెలిపారు. గాంధీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం సమ్మేళనానికి సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో అనేక ఖాళీలు ఉన్నాయని తెలిపారు. వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువతకు అనేక అంశాలపై శిక్షణిచ్చేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు పల్నాటి నాగరాజు, బిల్లా రాజేష్, కోలా శేఖర్, తలతోటి శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

సందడిగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



గుంటూరు రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ షేక్ మెహరున్నీసా తెలిపారు. వెంగళాయపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్‌భాగీదారి కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నారుల అభివృద్ధి, ప్రీస్కూలుపై అవగాహన సదస్సు, గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మెహరున్నీసా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం తీసుకుని చిన్నారులు, తల్లులు ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుష్మ, అనిలకుమారి, అంకమ్మ, రేఖ, భాగ్యలత పాల్గొన్నారు.

గడప గడపలో ఆనందాలు

వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళుతుంటే ప్రతి కుటుంబం తమకు ఆనందంగా స్వాగతం పలుకుతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తాడికొండ శివారు బడేపురం గ్రామంలోని గరువు ప్రాంతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలు సంతృప్తిగా ఉన్నారనేందుకు జగనన్న అందిస్తున్న నవరత్నాల పాలనే నిదర్శనమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకొని ఒక్క రూపాయి అవినీతి లేకుండా సంక్షేమాన్ని నేరుగా పేదవాడి ఖాతాలకు బదిలీ చేస్తున్న జగనన్న దేశంలోనే నెంబర్ 1 సీఎంగా నిలిచాడన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ భేదం లేకుండా సాగుతున్న జగనన్న పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో పేదవాడికి చేసిన మేలు ఏంటో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కార్పొరేట్‌లకు దోచిపెట్టడమే లక్ష్యంగా బాబు విద్య, వైద్యం, వ్యాపార రంగాలను పేదవాడికి దూరం చేసి నిలువు దోపిడీ చేశాడన్నారు. ఆ కారణంగా పేదలు 50 సంవత్సరాలు వెనక్కి వెళ్ళారన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలకు సంక్షేమం, అభివృద్ధి చేరువ చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆ కృషి ఫలితంగా నేడు పేదలు ఆర్థికంగా అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తున్నారన్నారు. బాబు ఆయనకు వత్తాసు పలుకుతున్న తోక పార్టీలు ఎల్లో మీడియాతో కలిసి ఎన్ని దుష్ప్రచారాలు చేసినా మరో 30 సంవత్సరాలు సీఎంగా జగనన్ననే గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనేది స్పష్టం అన్నారు. గ్రామ సర్పంచ్ తోకల సరోజినీ, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల హనుమంతరావు, నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, కొదమల విజయ కుమారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న జ్యేష్ఠాభిషేక మహోత్సవం



తెనాలిటౌన్: గంగానమ్మ పేటలోని శ్రీ విద్యాపీఠంలో సాలీగ్రామ మఠం ఆధ్వర్యంలో ఈ నెల 18న శ్రీవారి జ్యేష్ఠాభిషేక మహోత్సం నిర్వహిస్తున్నట్లు బాలస్వామిజీ తెలిపారు. విద్యాపీఠంలో గురువారం మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాల స్వామిజీ మాట్లాడుతూ శనివారం శ్రీవారి రథోత్సవం, ఆదివారం జ్యేష్ఠాభిషేక మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ ప్రవచకులు డాక్టర్ చిదంబర శాస్త్రి తిరుమలక్షేత్ర వైభవం గురించి ప్రవచనం చేస్తారని తెలిపారు. భక్తులు పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మఠం ట్రస్ట్ సభ్యులు నంబూరు వెంకటకృష్ణమూర్తి, ఎం.రమణయ్య, గోపు రామకృష్ణ, చుండూరు లోకనాథం, ఉప్పల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెడ్ స్లూయిజ్ మరమ్మతులకు శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిరూరల్: బకింగ్‌హామ్ కెనాల్‌కు అనుసంధానంగా వున్న పెరికల పూడి – చినపాలెం హెడ్ స్లూయిజ్ వద్ద పెద్దపెద్ద గోతులు పడి నీటి ప్రవహించకపోవడంతో స్థానికంగా ఉన్న రైతులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చి గురువారం పనులు చేపట్టేందుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరికలపూడి – చినపాలెం హెడ్ స్లూయిస్ వల్ల ఏడు వేల ఎకరాల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మరమ్మతులను నిర్వహించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లామని, వెంటనే స్పందించిన ఆయన తాత్కాలికంగా మరమ్మతులు చేయించి, సాగునీటిని విడుదల చేద్దామని, అందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని, పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించేవిధంగా నీటిపారుదల శాఖ అధికారులకు రాతపూర్వకంగా అందజేస్తామని, వారు చేయకపోతే పూర్తిస్థాయిలో తామే పనులు చేస్తామని ఎమ్మెల్యే ఆర్కే హామీ ఇచ్చారని తెలిపారు. తాత్కాలికంగా గోతులను పూడ్చేందుకు సొంత నిధులు ఖర్చుపెట్టి పనులు చేయిస్తున్నారని వారు తెలిపారు. ఈ హెడ్ స్లూయిస్ మరమ్మతుల వల్ల శృంగారపురం, పెదపాలెం, చినపాలెం, పెరుకలపూడి, చుక్కపల్లివారి పాలెం, మున్నంగి గ్రామాల్లో ఉన్న 7 ఎకరాలకు సాగునీరు సక్రమంగా అందుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు , గ్రామ సర్పంచ్ గంపల గంగాధర్, వైఎస్సార్ సీపీ నాయకులు నూతలపాటి కేశవరావు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ముస్లింల పక్షపాతి సీఎం వైఎస్ జగన్



పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల మేలు కోరే మనస్సున్న వ్యక్తి అని జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు షేక్ జిలాని, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తార్ బాషా పేర్కొన్నారు. నగరంపాలెంలోని వారి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ఆదాయం తక్కువగా ఉన్న మసీదులకు సంబంధించి వారిని ఆదుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. దీనిలో భాగంగా ఇమామ్‌లు, మౌజన్‌లు ఆర్థికసాయం నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆదాయం లేకుండా ఇబ్బందుల్లో ఉన్న మసీదులకు సంబంధించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వారి దరఖాస్తుల్ని జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. మైనార్టీలకు అండగా నిలబడే సీఎం జగన్ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని, కచ్చితంగా ప్రతి ఒక్కరికీ మేలు చేకూరుస్తున్నారని తెలిపారు. వివరాల కోసం 9949546459, 8374999586 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో వక్ఫ్ బోర్డు సభ్యుడు సమీవుల్లా బేగ్ పాల్గొన్నారు.